# ఆత్మ ద్వారా నడిపించబడటం

ఆత్మ మీతో నివసిస్తుంది **1 రోజు**

**<u>యోహాను 14: 16 - 17</u>**

*నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండు టకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపి యగు ఆత్మ ను మీకనుగ్రహించును. లోకము ఆయ నను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొంద నేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడ నివసించును, మీలో ఉండును.*

ప్రజలకు ఉన్న సమస్యలను బట్టి వాటిని గుర్తించి వాటి నుండి బయటి రావడానికి ఆదరణ కర్తలు వారికీ మద్దతు ఇస్తారు. ప్రతి అదరణకర్త ఒక ప్రతేకమైన సమస్య పైన వారికీ కేటాయించిన సమయం లోనే చెయ్యడానినికి ప్రయత్నిస్తారు ఎక్కువ సమయం తీసుకొంకుండా. ప్రజల వ్యక్తిగత సమస్య కానీ లేక జీవిత సమస్య కానీ ఏదైనా వారికీ మంచిగా పొందడానిని ఆదరణ కర్తలు ప్రయత్నిస్తారు.

పరిశుద్ధాత్మ మనకు ఒక సలహాదారుడిగా ఇవ్వబడింది. కేవలం ఒక నిర్దిష్ట సమయం కోసం కాదు ఎప్పటికీ. అతను మాతో నివసిస్తాడు మరియు మనలో ఉంటాడు. ప్రపంచం ఆయనను అంగీకరించలేదు ఎందుకంటే అది ఆయనను చూడలేదు, ఆయనను తెలుసుకొనలేదు

మనము ఎంతగానో గౌరవించే వ్యక్తి మన ఇంటికి వచ్చి మనతో కలిసి నివసిస్తూ ఉన్నారనుకోండి. ఆయనను మనము ఎంతో ప్రత్యేకముగా చుసుకుంటాము. ఆయనకు ఇష్టమైన వంట కానీ భోజనము కానీ ఆయనకు ప్రత్యేకముగా, సమయానికి ఇస్తాము. ఆయనకు అన్ని విధాలుగా ప్రత్యేకముగా చూస్తాము కదా.

మనలో ఉన్న పరిశుద్ధాత్మను మనము ప్రత్యేకముగా చుస్తున్నామా?.ఒక సలహాదారుడిగా అతను మనతో మాట్లాడటానికి ఇష్టపడతారు. మనము అయన మాటలు వినడానికి సమయము ఇస్తున్నామా?. చివరిగా మీరు పరిశుదాత్మ మాట విని అనుసరించిన విషయము ఏది? ఎంత కాలము అయింది?. మనము పట్టుదలగా ఒక నిర్ణయము తీసుకొని ప్రతి రోజు పాటించడానికి పరిశుదాత్మ చెప్పే విలువైన మాటలను విని వాటి ప్రకారముగా అనుసరిద్దామా అది మన ఇష్టాలకు వ్యతిరేకమైన కూడా.? అప్పుడే మనము పరిశుదాత్మ ద్వారా నడిపించబడుతున్నాము అని బలంగా చెప్పగలము.

**<u>అనుసరణ:</u>**

పరిశుదాత్మ తో మీరు ఒక విలువైన సమయాన్ని గడపండి. పరిశుదాత్మ మీ సమయం కోసం ఎదురు చూస్తుంది. అయన సలహాలు విని వాటిని అనుసరించి నడవండి.

**ఆత్మ మీకు అన్ని విషయాలు నేర్పిస్తుంది** **2 రోజు**

**<u>యోహాను 14: 26 - 27</u>**

*ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును. శాంతి మీ కనుగ్రహించి వెళ్లుచున్నాను; నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచ్చు నట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు; మీ హృదయ మును కలవరపడనియ్యకుడి, వెరవనియ్యకుడి*

మన జీవితంలో పాఠశాల కానీ లేక కళాశాలలో మనకి ఇష్టం లేని తరగతులు ఉంటాయి. ఎందుకంటే మనకు ఆ సబ్జెక్టు (విషయం) అంటే ఇష్టంలేక పోవచ్చు లేక ఉపాధ్యాయుడు ఇష్టంలేక పోవచ్చు. లేక తరగతి కంటే ఇష్టమైనది మనకి బయట ఉండొచ్చు, అది సినిమా లేక ఆటలు కావచ్చును.

పరిశుదాత్మ ఒక మంచి ఉపాధ్యాయుడు. పరిశుదాత్మ కంటే గొప్పగా ఎవ్వరు చెప్పలేరు. సబ్జెక్టు (విషయం) ఏదైతే నేర్పిస్తారో అదే మంచి సబ్జెక్టు (విషయం). ఒకవేళ మనము చాలా బిజీగా ఉంటున్నామేమో ఆ సబ్జెక్టు (విషయం) తెలుసుకోడానికి లేదా వినడానికి. ఒకవేళ మనకి సబ్జెక్టు (విషయం) అంటే ఇష్టమా లేదేమో. పరిశుదాత్మ చెప్పే విష్యం కంటే వేరే విషయం మనకి ఇష్టం ఉండొచ్చు.

సబ్జెక్టు (విషయం) మనకి శాంతిని కలుగజేస్తుంది. అది మన కష్టాల నుండి మన భయాల నుండి విడుదల చేస్తుంది. ఏదో ఒక రోజు ఆ విషయం వినవలసిందే, ఆ రోజు ఈ రోజు ఎందుకు కాకూడదు?

**అనుసరణ:**

పరిశుదాత్మ తో మీరు ఒక విలువైన సమయాన్ని గడపండి వచనం (దేవుడి వాక్యం) ద్వారా. మనకి సహాయం కోసం మరియు వాటిని అనుసరించడానికి పరిశుదాత్మకు అడగండి.

---

ఆత్మ యేసు గురించి సాక్ష్యమిస్తుంది **3 రోజు**

---

**యోహాను 15: 26**

*తండ్రియొద్దనుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త, అనగా తండ్రి యొద్దనుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చి నప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును.*

సాక్ష్యం యొక్క అర్థం: ఏదో ఒక విషయం గురించి తీవ్రంగా మాట్లాడటం, ముఖ్యంగా ఒక న్యాయస్థానంలో,
లేదా రుజువును అందించడము. మనము ఆత్మ ద్వారా నడిపించబడితే యేసును గురించి సాక్ష్యమిస్తాము.
యేసు తన శిష్యులతో, వారు మొదట నుంచి ఆయనతో ఉన్నట్లు సాక్ష్యం చెప్పాలని చెప్పారు.
కాబట్టి, పరిశుద్ధాత్మ మనతోనే ఎప్పటికి ఉంటుంది, ఎక్కువగా మనం యేసు క్రీస్తు గురించిన సాక్ష్యం చెప్పాలి

మన చుట్టుపక్కల చూసుకుంటే ప్రజలు ఎక్కువగా వేరే వారి గురించి, పద్ధతుల గురించి వారి అనుసరణ గురించి చెప్పేవారు ఉన్నారు, యేసు క్రీస్తు గురించి తక్కువలో తక్కువగా చెప్పేవాళ్లు ఉన్నారు.

మనకున్న అవకాశం ఏంటి? ఎక్కువగా యేసు క్రీస్తు గురించి చెప్పడమా లేక వేరే వాటి గురించి చెప్పడమా?

**అనుసరణ:**

యేసు క్రీస్తు గురించి ఎవ్వరైనా ఒక్కరికి చెప్పడానికి నిర్ణయం తీసుకోవాలి ఈ రోజు. ప్రతి రోజు అలవాటుగా మార్చుకొని రోజులో ఒక్క వ్యక్తి నుండి ఎక్కువ వ్యక్తులకు చెప్పే వారిగా మారాలి.

---

ఆత్మ యేసును మహిమపరుస్తుంది **4 రోజు**

---

**యోహాను 16 : 13-14**

*అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యము లోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభ. ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమ పరచును. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు*

*మిమ్మును సర్వసత్యము లోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమ పరచును.*

లోకములో చూసుకుంటే ప్రజల వారి గురించి ఎక్కువ గొప్పగా చూపిస్తారు. వారి గురించి ఎక్కువగా మాట్లాడతారు. అధికారం విషయం లో కూడా ప్రజలు ఎక్కువ మహిమ పరుస్తారు.

ఆత్మ ద్వారా నడిచినట్లయితే, ఆత్మ మనకు అన్ని విషయాల్లో సత్యానికి దారి తీస్తుంది. రక్షణ దేవుడి నుండి వస్తుంది. "హల్లెలూయా ! రక్షణ మరియు మహిమ మరియు శక్తి ఆయనకు చెందును గాక అని పరలోకములో ఒక స్వరం మనము వింటాము.

ఆత్మ తనంత తాను మాట్లాడదు ఏదైతే తాను వింటారో అది మరియు ఏమి జరగబోతుందో అవి మాట్లాడతారు.

మనము ఆత్మ ద్వారా నడిచినట్లయితే, దేవుడి యొక్క విషయములో మనము ఎదుగుతాము

**<u>అనుసరణ:</u>**

యేసు క్రీస్తు గురించి తెలుసుకొని ఆయనను మహిమ పరచడానికి పరిశుద్ధాత్మ మీకు ఎలాంటి విషయాల్లో సహాయం చేసింది. వాటిని తిరిగి అనుసరించండి. ముందు కంటే ఇప్పుడు మనం ఎలా ఉన్నాము?

---

మనము ధైర్యంగా మాట్లాడడానికి ఆత్మ సహాయపడుతుంది **5 రోజు**

---

**<u>అపొ. కార్యములు 4: 31-32</u>**

*వారు ప్రార్థనచేయగానే వారు కూడి యున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు పరి శుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి.విశ్వసించినవారందరును ఏకహృదయమును ఏకాత్మ యు గలవారై యుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు; వారికి కలిగినదంతయు వారికి సమష్టిగా ఉండెను.*

యేసు క్రీస్తు గురించి ప్రకటించునప్పుడు అపోస్తులు లేదా శిష్యుల యొక్క జీవితాలు చదువుతే వారు ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారు తెలుస్తుంది. కానీ వారు ఎప్పుడు భయపడి వెనకడుగు వేయలేదు. ఎందుకంటే వారు పరిశుద్ధాత్మతో నిండిన వారై ఆత్మ ధైర్యంతో మాట్లాడారు.

ప్రకటించడానికి లేక బోధించడానికి అవకాశం మనకు వస్తే మనం ధైర్యముగా బోధిస్తున్నామా లేక వేరే వారు చేస్తారు అన్ని అనుకుంటున్నాము. ఒకవేళ అది నాయకుల పని మాత్రమే అనుకుంటున్నమా?

నమ్మిన శిష్యులందరు హృదయములో ఏక భావము కలిగి ఒకే ఆలోచన కలిగిన వారై ఉన్నారు. ఎక్కడికి వెళ్లిన వారు ధైర్యముగా వాక్యాన్ని ప్రకటించారు.

**<u>అనుసరణ:</u>**

మీ యొక్క కూటమిలలో వాక్యాన్ని ధైర్యముగా ప్రకటించండి. ఒకవేళ మీరు తరచుగా వాక్యం బోధించే వ్యక్తి గా ఉంటే వేరే వారికీ అవకాశం ఇవండి.

**పరిశుద్ధాత్మకు అబద్ధమాడకూడదు** **6 రోజు**

**అపొ. కార్యములు 5: 1-3**

*అననీయ అను ఒక మనుష్యుడు తన భార్యయైన సప్పీరాతో ఏకమై పొలమమ్మెను.*
*భార్య యెరుకనే వాడు దాని వెలలో కొంత దాచుకొని కొంత తెచ్చి అపొస్తలుల పాదములయొద్ద పెట్టెను.*
*అప్పుడు పేతురు అననీయా, నీ భూమి వెలలో కొంత దాచుకొని పరి శుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయ మును ప్రేరేపించెను.?*

కొన్ని సార్లు మనకు ఇష్టమైన విషయాలు దేవుడి నుండి దాక్కొనడానికి మనలను గుడ్డివారిగా ఆలోచించే వారిగా చేస్తుంది. అననీయ, పరిశుదాత్మతో నిండిన వారు, కానీ కొంత కాలములోనే సాతానుని తన హృదయములోకి ఆహ్వానించారు.

మనం వీటితో నిండిన వారీగా ఉన్నామా? దేవుడి ప్రేమ కోసమా లేక లోకంలో ఉన్న వాటి కోసమా? కాబట్టియెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును. (యాకోబు 4: 4)

ఆత్మతో నడిపింపబడిన వారీగా ఉంటే, మనం ఎప్పుడు సత్యమే మాట్లాడతాము. ఎవరితోనైనా ఆసత్యం పలికిన యెడల దేవుడితో ఆసత్యం చెప్పినట్టే.

**అనుసరణ:**

గతంలో మనం ఎవరితోనైనా అసత్యం పలికిన యెడల, వెళ్లి వారితో ఒప్పుకొని క్షమాపణ అడగండి. ఇప్పటి నుడి సత్యం మాత్రమే మాట్లాడండి.

**పరిశుద్ధాత్మను పరీక్షించకండి** **7 రోజు**

**అపొ. కార్యములు 5: 7-9**

*ఇంచుమించు మూడు గంటల సేపటికి వానిభార్య జరిగినది యెరుగక లోపలికి వచ్చెను. అప్పుడు పేతురుమీరు ఆ భూమిని ఇంతకే అమ్మితిరా నాతో చెప్పుమని ఆమెను అడిగెను. అందుకామె అవును ఇంతకే అని చెప్పెను. అందుకు పేతురుప్రభువుయొక్క ఆత్మను శోధించుటకు మీరెందుకు ఏకీభవించితిరి? ఇదిగో నీ పెనిమిటిని పాతిపెట్టినవారి పాదములు వాకిటనే యున్నవి; వారు నిన్నును మోసికొని పోవుదురని ఆమెతో అనెను.*

అననీయ భార్యయైన సప్పీరా, అననీయ ను ఈ విషయం నుండి ఆపవచ్చు కానీ చూస్తే తాను కూడా గుడ్డిగా ఆలోచించింది. ఆమె కూడా అసత్యం చెప్పింది. మనం ఎవరిపట్లనైనా బావోద్వాగినికి గురిఅయినప్పుడు చాల త్వరగా ప్రభావితం కాగలము?

మన జ్ఞానానికి ఏదైనా తీసుకువచ్చినట్లయితే, మనం మాట్లాడటం మంచిది. మనము దేవునికి ఇష్టమైన వాటి పైన దృష్టి పెట్టాలి కానీ బావోద్వాగినికి సంబంధించిన వాటిపైన కాదు. ఎమోషన్స్ మనలను అసత్యానికి దారితీస్తాయి మరియు పరిశుద్ధాత్మను పరీక్షించేలా చేస్తాయి.

**అనుసరణ:**

మీ సహవాసం లో కానీ లేదా మీ కుటుంబంలో ఏదైనా విషయాలు మీకు దేవుడి చూపించినట్లైతే? ఆ విషయాల గురించి ప్రార్థన చేసి పరిశుద్ధాత్మ సహాయం తో వారితో మాట్లాడి వారు దేవుడి ని మహిమ పరచడానికి సహాయం చేయండి.

---

**పరిశుద్ధాత్మను ఎదిరించకండి** **8 రోజు**

---

**అపో. కార్యములు 7: 51-53**

*ముష్కరులారా, హృదయములను చెవులను దేవుని వాక్యమునకు లోపరచనొల్లనివారలారా, మీ పితరులవలె మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదిరించుచున్నారు. మీ పితరులు ప్రవక్తలలో ఎవనిని హింసింపక యుండిరి? ఆ నీతిమంతుని రాకనుగూర్చి ముందు తెలిపినవారిని చంపిరి. ఆయనను మీరు ఇప్పుడు అప్పగించి హత్య చేసినవారైతిరి. దేవదూతల ద్వారా నియమింపబడిన ధర్మశాస్త్రమును మీరు పొందితిరిగాని దానిని గైకొనలేదని చెప్పెను.*

దేవుడు మనకు ఆజ్ఞలను ఇచ్చింది వారికీ విధేయతగా జీవించడానికి . వాటికీ విధేయత చూపించకపోతే దేవుడు తన ప్రజలను పంపి వాటిని మనకు తెలిపి వాటి ప్రకారంగా నడవడానికి మార్గం చూపిస్తారు. దేవుని ఆదేశాలను తీసుకొచ్చే ప్రజలను అపహాస్యం చేసారు, అవమానించారు, చంపబడ్డారు.

మీ నాయకులను జ్ఞాపకము చేసికొనుము, నీకు దేవుని వాక్యమును గూర్చి చెప్పిన నాయకులను జ్ఞాపకము చేసికొనుము. మీకు దేవుని వాక్యము బోధించి, మీపైని నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకము చేసికొని, వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు, వారి విశ్వాసమును అనుసరించుడి.(హెబ్రీయులకు 13: 7). మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసినవారివలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు దుఃఖముతో ఆ పని చేసినయెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి.(హెబ్రీయులకు 13:17)

దేవుడి వాక్యాన్ని అనుమతించకపోతే పరిశుద్ధాత్మను ఎదిరించిన వారీగా ఉంటాము

**అనుసరణ:**

కొంత సమయం తీసుకొని ఒక నాయకుడితో కలిసి క్రీస్తులో ఎదగడానికి సహాయం తీసుకోండి. అయన/ఆమె చెప్పే మాటలను ఎదురించకండి.

---

**పరిశుద్ధాత్మను డబ్బు ద్వారా కొనకూడదు** **9 రోజు**

---

**అపో. కార్యములు 8: 18-21**

*అపొస్తలులు చేతులుంచుటవలన పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెనని సీమోను చూచి. వారియెదుట ద్రవ్యము పెట్టి నేనెవనిమీద చేతులుంచుదునో వాడు పరిశుద్ధాత్మను పొందునట్లు ఈ అధికారము నాకియ్యుడని అడిగెను. అందుకు పేతురునీవు ద్రవ్యమిచ్చి దేవుని వరము సంపాదించు కొందునని తలంచుకొనినందున నీ వెండి నీతోకూడ నశించును గాక. నీ హృదయము దేవునియెదుట సరియైనది కాదు గనుక యీ కార్యమందు నీకు పాలుపంపులు లేవు.*

కొన్ని సార్లు మనం డబ్బుతో ఏదైనా చేయగలము అనుకుంటాము. అలాగే సీమోను కూడా దేవుడి ఇచ్చిన పరిశుద్ధాత్మ అనే వరమును డబ్బుతో కొనాలనుకున్నాడు.

దేవుడు తన బహుమతిని ఎవరికీ ఇవ్వాలో నిర్ణయిస్తాడు. అది దేవుడు అనుమతి చేయకపోతే దానిని పొందలేము.దేవుడు ఇవ్వాలని నిర్ణయిస్తే తప్ప మనం ఎవరికీ ఇవ్వలేము. దేవుడికి ఎవరైతే విధేయులుగా ఉంటారో వారికీ మాత్రమే దేవుడి పరిశుద్ధమని ఇస్తారు.

**అనుసరణ:**

ఏ విషయములో మన హృదయం మారాలని పరిశుదాత్మకు అడగండి. ఆ విషయాలనుండి విడుదల కోసం దేవుడికి ప్రార్థన చేయండి.

---

**పరిశుద్ధాత్మ మనల్ని ప్రోత్సహిస్తుంది** **10 రోజు**

---

**అపొ. కార్యములు 9: 31**

***కావున యూదయ గలిలయ సమరయ దేశములం దంతట సంఘము క్షేమాభివృద్ధినొందుచు సమాధానము కలిగియుండెను; మరియు ప్రభువునందు భయమును పరిశు ద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను.***

ఇక్కడ పరిశుద్ధాత్మచే ప్రోత్సహించబడిన చర్చిలు మనము చూస్తున్నాము. వేళా సంఖ్యల్లో ఎదుగుదల, దేవుడి భయభక్తులతో నివసిస్తున్నారు.

నీ గత జీవితములో పరిశుద్ధాత్మ మిమ్మని ప్రోత్సహించి శక్తిని నింపిన విషయాలను మీరు గుర్తిస్తున్నారా? మన సంఘం యొక్క విషయం ఏంటి? మన కూటమి విషయం ఏంటి? అదే వేళా సంఖ్యల్లో ఎదుగుతుందా? మనం దేవుడి భయభక్తులతో నివసిస్తున్నామా? మన కూటమిలో ఉన్న శిష్యులు దేవుడి భయముతో నివసిస్తున్నారా? మనము శాంతి సమయాన్ని కలిగి ఉంటున్నామా?

**అనుసరణ:**

పరిశుద్ధాత్మ తో నిండిన ప్రోతాహం గల వ్యక్తిగా నిన్ను నీవు మార్చుకో. మీ కూటమి శిష్యులతో ప్రోత్సహసమయాన్ని గడపండి. దేవుడి భయభక్తి విషయాల్లో నడిపించండి.

---

**ఆత్మ అనుగుణంగా జీవించడం** **11 రోజు**

---

**రోమీయులకు 8:5-6**

*శరీరానుసారులు శరీరవిషయ ములమీద మనస్సు నుంతురు; ఆత్మానుసారులు ఆత్మవిషయ ములమీద మనస్సునుంతురు; శరీరాను సారమైన మనస్సు మరణము; ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమా ధానమునై యున్నది.*

మనం చాల సార్లు శరీరం గురించి అలోచించి మేధా శక్తి గురించి తక్కువగా ఆలోచిస్తాము. మేధా శక్తి మన శరీరములో ఉన్న భాగాలను అనుసరణలో పెడుతుంది. అది మనలను తెలివి మరియు జ్ఞానము వైపు నడవడానికి సహాయం చేస్తుంది. అది మనలను ప్రతిరోజు జ్ఞపకశక్తి వైపు నడిపిస్తుంది.

మనం మన మేధా శక్తిని ఆత్మసిద్ధితో నడిపించినట్లైతే, ఆత్మ యొక్క మాట వింటుంది. ఆత్మనుసారంగా నడిచే జీవితం మనకు శాంతిని ఇస్తుంది. శరీరానుసారంగా నడిపే జీవితం మరణాన్ని ఇస్తుంది.

**అనుసరణ:**

మన కోరికలు లేదా ఆలోచన విధానాల చిట్టా తాయారు చేసి అవి ఆత్మనుసారంగా ఉన్నాయా లేక లోకానుసారంగా ఉన్నాయా అని సరి చూసుకోవాలి.

---

ఆత్మ మన కొరకు ప్రార్ధిస్తుంది **12 రోజు**

---

**రోమీయులకు 8: 26-27**

*అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో ఆ ఆత్మ థానే మన పక్షముగా విజ్ఞాపనము చేయుచున్నాడు. మరియు హృదయములను పరిశోధించువాడు ఆత్మయొక్క మనస్సు ఏదో యెరుగును; ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము పరిశుద్ధులకొరకు విజ్ఞాపనము చేయు చున్నాడు.*

మన జీవితములో ఎప్పుడైనా ఒక సర్టిఫికెట్ (ధ్రువ పత్రం) కోసం కార్యాలయానికి (ఆఫీస్) వెళ్ళినప్పుడు, అక్కడ ఎవ్వరు తెలియక వాళ్ళు చెప్పే పద్ధతులు అర్ధం కాకా సతమతం అవుతున్నప్పుడు, మనకు తెలియని వక్తి ఎవరైనా వచ్చి మనకు సహాయం చేస్తే మనం అక్కడి నిండి శాంతిగా వెళ్లిన సందర్భం ఏదైనా ఉందా?

పరిశుద్దాత్మ మన బలహీనతలనుడి బయటికి రావడానికి సహాయం చేస్తుంది. కొన్ని సార్లు మన జీవితములో ఎలా ప్రార్ధన చెయ్యాలి, ఏమి చెయ్యాలి అని తెలియని పరిస్థితిలో పరిశుద్దాత్మ మనకు సహాయం చేస్తుంది. మనం చెప్పలేని భావాలను ఆత్మ పలికిస్తుంది.

**అనుసరణ;**

మీ యొక్క ప్రార్ధన జీవితం ఎదుగుదల కోసం పరిశుదాత్మకు ప్రార్ధన ద్వారా అడగాలి.ఆత్మనుసారంగా సహాయం తీసుకొని ఆ మార్గంలో నడవాలి. అప్పుడు మన జీవితములో సంతోషాన్ని చూడగలుగుతాము.

---

**పరిశుదాత్మలో నీతియు,శాంతియు మరియు సమాధానము 13 రోజు**

---

***రోమీయులకు 14:17-18***

*దేవుని రాజ్యము భోజన మును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది.ఈ విషయ మందు క్రీస్తునకు దాసుడైనవాడు దేవునికి ఇష్టుడును మనుష్యుల దృష్టికి యోగ్యుడునై యున్నాడు.*

మనం దేవుని రాజ్యములో ఉన్నాము. అందరూ క్రీస్తు సేవ చేయాలనుకుంటారు కానీ మనం క్రీస్తు సేవ ఎలా చేస్తున్నాము అన్నది ముఖ్యం. ఎవరైతే సేవ చేస్తారో వారు దేవుని మహిమ పరచినట్టు మరియు వారు మనుషులలో యొగ్గుడిగా ఉంటాడు.

మన పరిశుదాత్మలో నీతియు,శాంతియు సమాధానము కలిగిఉన్నామా? సన్నిహిత సంబంధం కలిగిఉన్నామా? మనం నీతిగా లేన్నప్పుడు శాంతిని, సమాధాన్ని కోల్పోతాము.

మనయొక్క ప్రతి ప్రయత్నం సంతోషానికి మరియు సన్నిహిత సంబంధానికి దారితీసే విధముగా ఉండాలి.

**అనుసరణ:**

మన జీవితములో శాంతిని దూరం చేసే సంఘటనలు ఉన్నాయా? ఒకవేళ ఉంటే పరిశుద్ధాత్మ సహాయముతో వాటిని గుర్తించి, శిక్షణ తీసుకొని తిరిగి శాంతిన్ని పొందండి. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును (మత్తయి 6:33) అనే ఆజ్ఞను నెరవేర్చడానికి మార్గాలను వెతకండి.

---

**ఆత్మ అన్ని విషయాలను శోధిస్తుంది** **14 రోజు**

---

**1 కొరింథీ 2: 9-11**

*ఇందును గూర్చిదేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరముకాలేదు అని వ్రాయబడియున్నది. మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలుపరచి యున్నాడు; ఆ ఆత్మ అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు. ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు.*

దేవుడు మనలను ప్రేమిస్తున్నారు. దేవుడు మనకోసం ఒక ప్రతేకమైనది సిద్ధం చేసి ఉన్నారు. తన ఆత్మ ద్వారా మనకి తెలియపరుస్తారు అది ఏమిటంటే యేసు క్రీస్తు. ఆత్మ దేవుని గురించి లోతైన విషయాలను తెలుసుకుంటుంది.

ఎదుటి వ్యక్తి ఆలోచనలను తెలుసుకొనే సామర్థ్యం మనకు ఉందా? మనకు చాల దగ్గర వ్యక్తికైన కూడా తెలుసుకోలేము. కానీ దేవుడి గురించి తెలుసుకోడానికి ఆత్మ సహాయం చేస్తుంది. దేవుడు ఇచ్చిన పరిశుద్ధాత్మ అనే వరము ద్వారా మనం దేవుడి గురించి ఎంత ప్రత్యేకముగా అలోచించి తెలుసుకుంటున్నాము.

**అనుసరణ:**

సమయం తీసుకొని దేవుడు ఇచ్చిన పరిశుదాత్మ అనే వరం గురించి దేవుడికి కృతజ్ఞతస్తుతులు తెలపాలి.

---

**మీ శరీరం పరిశుద్ధాత్మ ఆలయం** **15 రోజు**

---

**1 కొరింథీ 3: 16-17**

*మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసినయెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు.*

దేవాలయానికి లేదా సంఘానికి (చర్చ్) వెళ్ళినప్పుడు అక్కడ అన్ని రకాల పాపానికి సంబంధించిన విషయాలు జరుగుతున్నవని ఊహించండి, అవి చూసి మనం నిరుత్సాహం అవుతామా... లేదా?. మన సహవాసములో అలాంటి విషయాలు చూసినప్పుడు మనకు కోపం వస్తుంది.

అదే విదంగా మన శరీరం కూడా అన్ని పాపాలకు దూరంగా ఉండాలి. జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీర మునకు హానికరముగా పాపము చేయుచున్నాడు (1 కొరింథీ 6:18). దేవుడి యొక్క ఆలయాన్ని నాశనం చేయకండి. దానిని పవిత్రంగా ఉంచండి.

మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి (1 కొరింథీ 6:19-20).

**అనుసరణ:**

సమయం తీసుకొని దేవుడికి ప్రార్థన చేసి మీ యొక్క పాపలను ఒప్పుకొని పాపక్షమాపణ కోరండి. మన శరీర భాగాలను దేవుడిని మహిమ పరచడానికి ఉపయోగించేలా ప్రణాళిక చేయండి.

---

ఆత్మ యొక్క అభివ్యక్తి **16 రోజు**

---

**1 కొరింథీ 12: 4-7**

***కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని ఆత్మ యొక్కడే. మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే. అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడు చున్నది.***

మనం అందరం వేరువేరుగా ఉన్న ఆత్మ ఒక్కటే. ప్రతి ఒక్క శిష్యుడికి అదే విధమైన ప్రత్యేకత ఇవ్వాలి. కొన్ని సార్లు వ్యక్తి లో ఉన్న తలాంతులను (టాలంట్స్) బట్టి వారికీ ప్రత్యేకత ఇస్తాము. అందరిలో ఒకే దేవుడు పని చేస్తారు.

ప్రతి ఒక్కరికీ ఆత్మ యొక్క అభివ్యక్తి మంచి కోసం ఇవ్వబడింది. మనలో ఏదైతే తలంతు ఉందో ఆ తలాంతును మంచి కోసం ఉపయోగిస్తున్నామా?

**అనుసరణ:**

నీలో ఉన్న ఆ తలాంతు గుర్తించడానికి పరిశుద్ధాత్మ ద్వారా తెలుసుకొని దేవుడికి కృతజ్ఞతలు తెలపండి. ఆ తలాంతుని సంఘములో, కూటమిలో ఉపయోగపడే విధంగా మార్గాలను వెతకండి.

---

**దేవుడు ఆత్మ యొక్క పనిని నిర్ణయిస్తాడు** **17 రోజు**

---

**1 కొరింథీ 12: 8-11**

ఏలాగనగా, ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మననుసరించిన జ్ఞాన వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మవలననే స్వస్థపరచు వరము లను, మరియొకనికి అద్భుతకార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ భాషలును, మరి యొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడి యున్నవి.అయినను వీటినన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు.

మనం సంఘములో ఉన్న శిష్యులలో ఒకొక్కరిరిలో ఒక్క ఫలం చూడగలము. ప్రతి ఒక్కరు ఒకే విధమైన ఆత్మ కలిగి ఉండి, ఒకే విధమైన పనిని చేస్తారు. అదే విధముగా, మనం ఏమి చెయ్యాలి అన్నది మన నిర్ణయం కాదు. మనకు చెయ్యాలి అని కోరిక ఉన్న దేవుడు మనం చెయ్యాలిసిన పనిని నిర్ణయిస్తారు.

పరిశుదాత్మ యొక్క ఫలాలు వివిధరకాలుగా దేవుడి చిత్తం ప్రకారముగా పంచబడినవి. మీలో ఉన్న ఆ ఫలాని మీరు గుర్తించారా? మంచి పని కోసం దానిని ఉపయోగిస్తున్నామా?

మనలో వివిధ రకాల ఫలాలు ఉన్నప్పటికీ, అందరిని దేవుడి రాజ్యం తయారు చేయడానికి ఎన్నుకొన్నారు.

**అనుసరణ:**

దేవుడి రాజ్యములో మనలను శక్తివంతముగా ఉపయోగించడానికి దేవుడి ప్రార్ధన చెయ్యాలి. మన తలాంతుని దేవుడి కోసం ఉపయోగించాలి.

**ఆత్మ, జీవితాన్ని ఇస్తుంది** **18 రోజు**

**2 కొరింథీ 3: 5-6**

*మావలన ఏదైన అయినట్లుగా ఆలోచించుటకు మాయంతట మేమే సమర్థులమని కాదు; మా సామర్థ్యము దేవుని వలననే కలిగియున్నది. ఆయనే మమ్మును క్రొత్త నిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరి చారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు. అక్షరము చంపునుగాని ఆత్మ జీవింపచేయును.*

మేము సమర్ధవంతంగా ఉండాలి (సమర్ధవంతమైన మరియు సామర్థ్యం కలిగి ఉండాలి). క్రొత్త నిబంధన పరిచారకులుగా, దేవుడు మనల్ని సమర్ధవంతులుగా చేసియున్నాడు. లేఖ రాతిపలకలపై రాసిన దాని బాహ్య భావంలో చట్టం. పాత నిబంధన ద్వారా చట్టం యొక్క లేఖ వచ్చింది.
కొత్త నిబంధనలో, మన హృదయాల మీద వ్రాయబడిన చట్టం మనకు ఆత్మ అవుతుంది. అది మనలో ఉండి మనకు మార్గ సూచికగా ఉంటుంది. అయితే, ఆత్మ మరియు లేఖ రెండు శత్రువులు కాదు. అవి రెండు కలిసి పని చేయును కానీ ఆత్మ మనకి జీవితాన్ని ఇస్తుంది.

**అనుసరణ:**

ఒక పరిచారకులుగా మీరు సమర్ధవంతముగా ఉన్నారా?(పరిచారకుడు అనగా సేవకుడు). ఏ విషయాల్లో మనం సమర్ధవంతగా ఉండాలి అన్న విషయాలని అలోచించి, దేవుడికి ప్రార్ధన చేయండి. ఒక పరిచారకుడిగా (సేవకుడు) మన పరిశుతాత్మకు సేవ చేయాలి.

**ఆత్మ యొక్క కూటమి మహిమాన్వితమైనది** **19 రోజు**

**2 కొరింథీ 3: 7-9**

*మరణ కారణమగు పరిచర్య, రాళ్లమీద చెక్కబడిన అక్షరములకు సంబంధించినదైనను, మహి మతో కూడినదాయెను. అందుకే మోషే ముఖముమీద ప్రకాశించుచుండిన ఆ మహిమ తగ్గిపోవునదైనను,ఇశ్రాయేలీయులు అతని ముఖము*

*తేరిచూడలేక పోయిరి. ఇట్లుండగా ఆత్మ సంబంధ మైన పరిచర్య యెంత మహిమగలదై యుండును? శిక్షా విధికి కారణమైన పరిచర్యయే మహిమ కలిగినదైతే నీతికి కారణమైన పరిచర్య యెంతో అధికమైన మహిమ కలదగును.*

పాత నిబంధన ఖండించేటువంటి కుటమి, కొత్త నిబంధన ధర్మానికి సంబంధించినది. మన హృదయాలకి సంబంధించిన విషయాలను సరిచేస్తుంది. ఖండించేటువంటి కుటమి పైన గురి కలిగి ఉన్నామా? లేక ధర్మానికి సంబంధిచిన కుటమి పైన గురి కలిగి ఉన్నామా?

పాత నిబంధన యొక్క కీర్తి మోషే ముఖం ద్వారా ప్రకాశిస్తూ ఒక క్షీనతకి కీర్తి ఉంది, కానీ కొత్త నిబంధన కీర్తికి క్షీనత లేదు.

ఎంతో అద్భుతమైన కుటమి దేవుడు మనకు ఇచ్చినందుకు మీరు  విశేషంగా భావిస్తున్నారా?

**అనుసరణ:**

ఒక భాగస్వామిని కనుగొని దేవుడు మనకిచ్చిన అద్భుత కూటమిని బట్టి  ధన్యవాదాలు తెలపండి.

---

**ఆత్మ మనకు  సంచకరువుగా ఇవ్వబడింది** **20 రోజు**

---

**2 కొరింథీ 5: 5-7**

*దీని నిమిత్తము మనలను సిద్ధపరచినవాడు దేవుడే;మరియు ఆయన తన ఆత్మ అను సంచకరువును మన కనుగ్రహించియున్నాడు. వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకొను చున్నాము,గనుక ఈ దేహములో నివసించుచున్నంత కాలము ప్రభువునకు దూరముగా ఉన్నామనియెరిగి యుండియు, ఎల్లప్పుడును ధైర్యముగలవారమై యున్నాము.*

మీరు మీ ఇంటి కోసం ఎవరికైనా మొత్తం డబ్బులో కొంత డబ్బు ఇచ్చినట్లయితే, దాని అర్థం మీరు వారికీ నమ్మకముగా మొత్తం డబ్బు తర్వాత ఖచ్చితముగా ఇస్తాము అని అర్థం.

దేవుడు రాబోయేదేమిటని హామీ ఇచ్చే మాటగా మనకు ఆత్మని ఇచ్చాడు. మనము ఈ గుడారములో ఉండగా మన పరలోక నివాసము ధరించుకొనుటకు నిలుచుచున్నాము.

మనము విశ్వాసం ద్వారా జీవించడం అవసరం, దృష్టితో కాదు. మనకోసం తండ్రి తన ఇంటిలో (పరలోకములో) ఒక స్థలం సిద్దపటుచేసి ఉన్నారు.

**అనుసరణ:**

పరిశుద్ధాత్మ నుండి వచ్చిన విశ్వాసం ద్వారా, నేడు దేవుడి కోసం ప్రాముఖ్యమైన పని చేయండి.

**ఆత్మ సహాయంతో మీ లక్ష్యాన్ని సాధించండి** **21 రోజు**

**గలతీ 3:1-3**

*ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను? సిలువవేయబడినవాడైనట్టుగా యేసు క్రీస్తు మీ కన్నులయెదుట ప్రదర్శింపబడెనుగదా! ఇది మాత్రమే మీవలన తెలిసికొనగోరుచున్నాను; ధర్మ శాస్త్ర సంబంధ క్రియలవలన ఆత్మను పొందితిరా లేక విశ్వాస ముతో వినుటవలన పొందితిరా? మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, యిప్పుడు శరీ రానుసారముగా పరిపూర్ణులగుదురా?*

పరిశుద్ధాత్మ చట్టం యొక్క క్రియల ద్వారా సంపాదించిన బహుమానం కాదు. కొద్దీ విశ్వాసంతో పొందినది.

చిన్న విశ్వాసం ద్వారా మరియు యేసులో నివసించేవారికి ఆధ్యాత్మికంగా ఎదుగుదల ఉంటుంది అంతే కానీ శరీర క్రియల ద్వారా కాదు, గలతీయులు శరీర క్రియల ద్వారా అని ఆలోచిస్తూ మోసగించేవారు.
ఆత్మతో మన లక్ష్యాన్ని సాధించాలని ప్రారంభించిన తర్వాత, మన లక్ష్యాన్ని సాధించడానికి మానవ ప్రయత్నాలు చేస్తున్నామా?

**అనుసరణ:**

మీ జీవితములో ఏ ఏ విషయాల్లో మనం విశ్వసాన్ని కనపరుస్తున్నాము అని సరి చూసుకోవాలి. మీ కొత్త సంవత్సర తీర్మానాలు మరియు లక్ష్యాలను చూడండి మరియు మీరు ప్రారంభంలో ప్రణాళిక చేసిన ప్రకారంగా వాటిని సాధిస్తున్నారా లేదా అని సరి చూసుకోవాలి. పరిశుద్ధాత్మ సహాయముతో మీరు చేసిన ప్రణాళిక కన్నా ఎక్కువగా చేయడానికి మార్గాలను వెతకండి. దేవుడికి ప్రార్ధన చేయండి.

**"నాయనా", "తండ్రి", అని ఆత్మ పిలిస్తుంది** **22 రోజు**

**గలతీ 4: 6 – 9**

*మరియు మీరు కుమారులై యున్నందుననాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను. కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవునిద్వారా వారసుడవు. ఆ కాలమందైతే మీరు దేవుని ఎరుగనివారై, నిజమునకు దేవుళ్లు కానివారికి దాసులై యుంటిరి గాని, యిప్పుడు మీరు దేవునిని ఎరిగినవారును, మరి విశేషముగా దేవునిచేత ఎరుగబడినవారునై యున్నా రు గనుక, బల హీనమైనవియు నిష్ ప్రయోజనమైనవియునైన మూల పాఠములతట్టు మరల తిరుగనేల? మునుపటివలె మరల వాటికి దాసులైయుండ గోరనేల?*

మీరు గొప్ప రాజు లేదా  అధ్యక్షుడు (ప్రెసిడెంట్) కుమారుడు అని ఊహించుకోండి. మీ జీవితం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఒక రాజు కుమారుడిగా మీరు ఎలాంటి కళలు లేదా కోరికలు కలిగి ఊంటారు?

మనము దేవుని పిల్లలము . మనము ఇక బానిస వాళ్ళము  కాదు కానీ అయన  కుమారుడు గా ఉన్నాము. అయన వారసులుగా చేసి యున్నాడు. అయన రాజ్యం కోసం మనము కలలు కంటున్నామా?. దేవుడు తన కుమారులను, కుమార్తెలుగా మనల్ని పిలిచాడు, ఎంత గొప్ప భాగ్యము ఇది.

మీరు ఏదైనా లేదా ఎవరైనా లేదా ఏదైనా ఇతర బాధాకరమైన సూత్రాలు / నేరారోపణలు ద్వారా బానిసలుగా ఉన్నారా?

**అనుసరణ:**

బలహీనమైన మరియు బాధాకరమైన సూత్రాలను జాబితా చేయండి. మీకు సహాయం చేసే శిష్యుడితో కలిసి మీ శోధలనల నుండి బయటికి రావడానికి సహాయం తీసుకోండి. వాటి నుండి బయటికి రావడానికి దేవుడి ప్రార్థన చేయండి.

---

**ఆత్మ ద్వారా జీవించండి.** **23 రోజు**

---

**గలతీ 5: 16 – 17**

*నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచు కొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు.*

మనము ఆత్మ ద్వారా నడిచినట్లైతే పాపపు స్వభావం యొక్క కోరికలను చేయము. ఆత్మ మనకు ఎప్పుడు తోడుగా ఊంటుంది.

మీ తండ్రి ఎల్లప్పుడూ మీతో ఉన్నాడు అని మీరు ఊహించుకోండి , మీరు ఏదైనా పాపం చేయటానికి ప్రయత్నిస్తే. తండ్రి ఆ పాపం చేయటానికి మిమ్మల్ని అనుమతించడు. ఇంకో విధంగా చెప్పాలంటే, మీరు మీ తండ్రిని పక్కకు పంపి ఆ పాపం చెయ్యాలిసి వస్తుంది.

మన ఆత్మను పక్కకు పంపి పాపపు యొక్క కోరికలను నెరవేర్చకండి. మన ఆత్మను పక్కకు పోనివ్వకుండా మనం బలంగా ప్రయత్నించాలి.

**అనుసరణ:**

నీలో ఉన్న పాపపు కోరికలను గుర్తించి వారి నుండి విడుదల కోసం ప్రార్థన చేయండి. ఆత్మ యొక్క మాట విని వారి మార్గాలగుండా నడవండి. ఆత్మనుసారంగా జీవించి అందులో ఉన్న ఆనందాన్ని పొందండి.

---

**ఆత్మ యొక్క ఫలం** **24 రోజు**

---

**గలతీ 5: 22 – 25**

*అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయా ళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశా నిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియులేదు.*

*క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛల తోను దురాశలతోను సిలువవేసి యున్నారు. మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మ ను అనుసరించి క్రమముగా నడుచుకొందము.*

మనలో ఆత్మ యొక్క ఫలాలు ఉన్నాయా? ఎవరు ఆ యొక్క ఫలాని చేయగలరు? అది మన వలన కాదు కానీ ఆత్మ ద్వారా చేయగలము అన్న విషయాన్ని మనము తెలుసుకోవాలి. మనం చెయ్యాల్సిన పని ఒక్కటే, ఆత్మని మనహృదయం అనే గదిలోనికి ఆహ్వానించాలి. ఆత్మ మన జీవితాన్ని నడిపించేలా ఊండాలి. మన పాప స్వభావానికి చెందిన విషయాలని మనం చంపాలి. (ఒక తోట నుండి అన్ని ముళ్ళు, ముల్లంగిలు, కలుపు మొక్కలను తొలగించడం ద్వారా మంచి చెట్టు వృద్ధి

చెందుతుంది మరియు మంచి ఫలాన్ని ఉత్పత్తి చేస్తుంది). మనకోసం జీవించడం మాని క్రీస్తు కోసం జీవించండి. అప్పుడు ఆత్మ ఫలాలు ఇస్తుంది.

ఒక ఆధ్యాత్మిక వ్యక్తి తన జీవితములో ఇవ్వబడిన అన్ని లక్షణాలు కలిగివు ఉంటాడు. పాపపు స్వభావాన్ని దాని కోరికలు మరియు కోరికలతో సిలువ వేసినప్పుడు మాత్రమే ఆ లక్షణములు వస్తాయి.

మనం చేసే ప్రతి ప్రయత్నం పాపపు స్వభావాన్ని దాని కోరికలు సిలువ వేసే విధంగా ఉండాలి.

**అనుసరణ:**

మనలో ఇంకా ఏవైతే పాపపు స్వభావాలు ఉన్నాయో వాటిని జాబితాను తయారుచేసి, ప్రార్ధన ద్వారా మంచి ప్రణాళిక చేసి, వాటిని చంపివేసి, పరిశుదాత్మ తో మంచి జీవితాన్ని గడపండి. ఆత్మ ఫలాలు ఫలించండి.

---

**ఆత్మ ఒక ముద్ర** **25 రోజు**

---

**ఎఫెసీ 1:13-14**

*మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మ చేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు.*

అధికారిక ముద్ర లేని (లేదా స్టాంపు) లేకుండా ఒక సర్టిఫికేట్ కి విలువ లేదు మరియు ఆమోదించబడదని మనకు తెలుసు.

మనము సువార్త విన్నప్పుడు, మనం క్రీస్తులో చేర్చబడ్డాము.మనం నమ్మినప్పుడు, పశ్చాత్తాపపడి బాప్తిస్మము పొందినప్పుడు మనకు పరిశుద్ధాత్మ ఒక ముద్రగా ఇవ్వబడింది.

దేవుడు మనలను తన వారీగా ముద్ర వేసియున్నారు, మనము ఎంత ప్రత్యేకముగా భావించాలి? మన పేర్లు జీవ గ్రంధములో లికించబడినందుకు ఎంత గొప్ప వారీగా భావించాలి?.

**అనుసరణ:**

మిమ్మల్ని ఆహ్వానించిన శిష్యులను, వాక్యం బోధించిన వారిని జ్ఞాపకం ఉంచుకోండి. ప్రార్ధన చేసి, వారికి ప్రోత్సాహాన్ని తెలియజేయండి. నీలో ఉన్న పరిశుద్ధాత్మ గురించి దేవునికి ధన్యవాదాలు తెలపండి.

---

**ఆత్మ యొక్క ఏకత్వం కలిగి ఉండండి** **26 రోజు**

---

**ఎఫెసీ 4:1-3**

*కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను.*

ఐక్యత అనేది  ప్రతి సమూహంలో కానీ జట్టులో కానీ  చర్చిలో కానీ ముఖ్యమైన విషయం. ఐక్యతను అణచివేయడం, సాతాను తన ప్రణాళికలను నెరవేర్చే కీలక ఆయుధంగా చెప్పవచ్చు.

మనము ఒక కుటుంబంగా ఐక్యమై ఉన్నామా ?, కూటమిలో ఐక్యమై ఉన్నామా ....? ఒక వేళా లేకపోతే, ఈ సమయంలో మంచి నిర్ణయం తీసుకోండి మార్పు తీసుకొని రండి. దీనిని ప్రాధాన్యంగా ఉంచండి; కొంచెం ఆలస్యం మరింత నష్టం కలిగిస్తుంది.

ఐక్యపరచడానికి, మనకు పూర్తిగా నమ్రత, సున్నితత్వం , సహనం మరియు ప్రేమతో ఒకరినొకరు సహించడం ఉండాలి.

**అనుసరణ:**

మన సహవాసములో, కుటుంబంలో ఎదుగుదల కోసం, తగ్గింపు గుణం కోసం, మంచి సూచలన కోసం పరిశుదాత్మ కు ప్రార్ధన చేయండి. మీలో ఏ విషయం లో కానీ లేక వ్యక్తి పట్ల గర్వ ఉంటే, ఒప్పుకొని మారుమనస్సు పొంది, మంచి సహవాసాన్ని కలిగి ఉండండి. శాంతి అనే బంధాన్ని నిర్మించండి.

---

**ఒకే ఆత్మ ఉంది** **27 రోజు**

---

**ఎఫెసీ 4:4-7**

*శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపువిషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాస మొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలోఉన్నాడు. అయితే మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణముచొప్పున కృప యియ్యబడెను.*

క్రీస్తు నుండి కృపను పొందడం అన్నది ఒక గొప్ప భాగ్యం. అతను దాన్ని పేరు చేశాడు. యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. దేవుడు అన్నింటిపైన, అన్నింటి ద్వారా మరియు  అన్నింటిలోనూ ఉన్నాడు. మనకు ఒకే శరీరము మరియు ఒకే ఆత్మ ఉంటుంది.

మనము  అన్నింటికన్నా ఎక్కువగా దేవుణ్ణి చూస్తున్నామా? ఒక ప్రభువు, ఒక విశ్వాసం, ఒక బాప్తిసము, ఒక దేవుడు అని అంగీకరిస్తారా? మన తోటి వారు మనం దేవుడి కోసం చేసే ప్రణాళిక ద్వారా మనతో ఐక్యత కలిగి ఉన్నారా?

ఆలా కాకుండా, మన సొంత ఆలోచనతో, సొంత ప్రణాళికతో, తోచిన దారిలో, నా దేవుడు నా ఇష్టం అంటూ, మీ సొంత అర్ధంతో ఉంటున్నారా? ............

**అనుసరణ:**

తన కృపకు మరియు అతని పిలుపు కోసం దేవునికి ధన్యవాదాలు తెలపండి. మీరు పిలువబడిన సమయాల్లో మరియు మీరు దేవుడిని అనుసరించడానికి చేసిన నిర్ణయాలన్నింటిని గుర్తుంచుకోవాలి. గొప్ప గౌరవం మరియు ప్రేమతో సమానంగా ప్రతి ఒక్కరితో సేవ చేయండి.

**దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుము** 28 రోజు

**ఎఫెసీ 4:29-31**

*వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అను కూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీనోట రానియ్యకుడి. దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి; విమోచనదినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడి యున్నా రు. సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి.*

నరుల చెడు తనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి, తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృద యములో నొచ్చుకొనెను.

పరిశుద్ధతను నిర్లక్ష్యం చేయడం లేదా భౌతిక విషయాలపై ఆధారపడటం ద్వారా మనలో ఉన్న ఆత్మను దుఃఖపరచవచ్చు. మనము ప్రార్ధన చెయ్యడానికి సమయం తీసుకోలేనంతగా బిజీగా ఉన్నప్పుడు పరిశుదాత్మ ని దుఃఖపరుస్తాము.
మన మాటలు, ప్రవర్తన ఇతరులను విశ్వాసములో బలపరిచే విధంగా ఉందా? వారి యొక్క అవసరతను బట్టి?

**అనుసరణ:**

ప్రార్ధన చేసి, మీ హృదయానికి దగ్గరగా ఉన్న వక్తిని కలిసి మీ మాటలు ఎదుటి వారిని ప్రోత్సహహించే విధముగా ఉన్నాయా? లేక వారిని భాధపరిచే విధముగా ఉన్నాయా అని తెలుసుకోండి. వారు చెప్పే మాటలను స్వీకరించి, ఒప్పుకొని వాటి నుండి మారుమనస్సు కలిగి ఉండండి. ఇకనుంచి పరిశుదాత్మను దుఃఖపరిచే విధముగా కాకుండా, ఇతరులను విశ్వాసములో బలపరిచే విధంగా ఉండాలని మన ప్రవర్తను మార్చుకోవాలి. పరిశుదాత్మను సంతోష పరిచే వ్యక్తి గ ఉండాలి.

**ఆత్మ ఖడ్గము** 29 రోజు

**ఎఫెసీ 6: 16-17**

*ఇవన్ని యుగాక విశ్వాసమను డాలు పట్టు కొనుడి; దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్ని టిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును,దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించు కొనుడి.*

దేవుడు మనలను ఆధ్యాత్మిక సైనికుల వాలే కావాలని కోరుకున్నాడు. మనము దేవుని యొక్క పూర్తి యుద్ధ కవచాలు ధరించాలని కోరుకుంటున్నాడు. కాబట్టి సాతాను యొక్క పథకాలను మనము ఎదుర్కోవచ్చును.

ఒక సైనికునికి కీలక ఆయుధాలలో ఖడ్గం ఒకటి. ఊహించండి, సైనికుడు ఖడ్గం లేకుండా యుద్ధానికి వెళ్తే ఎలా ఉంటుంది. అదే విధముగా దేవుడి వాక్యాన్ని మనము ధ్యానించంకపోతే అదే జరుగుతుంది. చాలా ఎక్కువగా శిష్యులు దేవుడి వాక్యాన్ని వినకపోవడం ద్వారా దేవుడికి దూరం అవుతారు. మీ యొక్క బైబిల్ పఠనం ఎలా ఉంది?

**అనుసరణ:**

దేవుడి వాక్యాన్ని ప్రతి రోజు ధ్యానించడానికి గురి కలిగి ఉండండి. మీరు నేర్చుకుంటున్న వాక్యాన్ని, విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోండి. అది ప్రతి రోజు ఒక అలవాటుగా మార్చుకోండి. దేవుడు మీతో మాట్లాడుతున్న విషయాల్ని ఒక పుస్తకములో వ్రాయడానికి ప్రయత్నించండి. నమ్మకముగా దేవుడిని అనుసరించండి. ప్రతి రోజు లేదా ప్రతి వారం ఒక

వాక్యాన్ని నేర్చుకునే విధముగా ప్రణాళిక చేయండి. సాతాన్ని ఎదుర్కోడానికి దేవుడి వాక్యాన్ని ధ్యానించండి. మీ యొక్క విశ్వాసాన్ని బలపరుచుకోండి.

**దేవుని కృపావరము ప్రజ్వలింప చేయడం** **30 రోజు**

**2 తిమోతికి 1: 6-7**

*ఆ హేతువుచేత నా హస్తనిక్షేపణమువలన నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింప చేయవలెనని నీకు జ్ఞాపకము చేయుచున్నాను. దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు.*

దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను. ధైర్యం, శక్తి, ప్రేమ మరియు స్వీయ-క్రమశిక్షణతో మనం జీవిస్తున్నాము లేదా అని ప్రశ్నిచుకోవాలి.

దేవుడు మనలను కృపావరము ద్వారా  ప్రజ్వలింపవలెనని కోరుకుంటున్నాడు. దేవుడు మనకు ఇచ్చిన కృప వరములను ఉపయోగించడానికి. ఎలాటి ప్రయత్నాలను మనము చేస్తున్నాము?

దేవుడు మనలను చూసి, భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైనవాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని,  మనతో అన్నప్పుడు ఎంత గొప్పగా ఉంటుంది.

**అనుసరణ:**

ఎవరైతే పేదరికంలో ఉన్నారో వారి మీద నీ ప్రేమను కురిపించు.

**పరిశుద్ధాత్మలో ప్రార్థన చేయండి** **31 రోజు**

**యూదా 1; 18-21**

మన ప్రభువైన యేసుక్రీస్తు అపొస్తలులు పూర్వ మందు మీతో చెప్పిన మాటలను జ్ఞాపకము చేసికొనుడి. అట్టివారు ప్రకృతి సంబంధులును ఆత్మ లేనివారునైయుండి భేదములు కలుగజేయుచున్నారు. ప్రియులారా, మీరు విశ్వసించు అతిపరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు, పరిశుద్ధాత్మలో ప్రార్థనచేయుచు, నిత్య జీవార్థమైన మన ప్రభువగు యేసుక్రీస్తు కనికరముకొరకు కనిపెట్టుచు, దేవుని ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండుడి.

అతి పరిశుద్ధమైన  విశ్వాసములో ఎదగడానికి మన వంతు ప్రయంత్నం మనము చేస్తున్నామా?, దేవుడికి వ్యతిరేకమైన విషయాల గురించి చెప్పే వక్తులతో మనం ప్రభావితమవుతున్నామా?

వారి సొంత విషయాలను చెప్పి, వాటి ప్రకారముగా నడిపించడానికి ప్రభావితం చేసే వారు చాలా మంది ఉన్నారు. అలంటి వారి విషయాల నుండి మనం ప్రభావితం అవ్వకుండా ఉండడానికి ప్రార్ధన చెయ్యాలి.

(ఎఫెసీ 6:18) ఆత్మవలన ప్రతి సమయమునందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపనచేయుచు మెలకువగా ఉండుడి.

**అనుసరణ;**

మీ కూటమిలో ఉన్న ప్రతో యొక్క శిష్యుడి గురించి ప్రార్ధన చేయండి, దేవుడు మంచి తెలివిని, మంచి జ్ఞానాన్ని ఇవ్వాలని వాటి ప్రకారముగా, విశ్వాసముగా జీవించాలని, దేవుడి స్వరం వినాలని ప్రార్ధన చేయండి.